www.siddipetpower.com

# సిద్ధిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 76 | హైదరాబాద్ | బుధవారం | 04-06-2025 | పేజీలు: 04 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## తెలంగాణలోని కొత్త మున్సిపాలిటీల్లో వార్డుల విభజనకు కసరత్తు

**హైదరాబాద్ జూన్ 03(సిద్దిపేట పవర్):**

తెలంగాణలోని కొత్త మున్సిపాలిటీల్లో వార్డుల విభజనకు కసరత్తు మొదలైంది. ప్రతిపాదనలు తయారు చేసిన పురపాలకశాఖ బుధవారం నోటిఫికేషన్ ఇవ్వనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 18 నూతన మున్సిపాలిటీలను ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసింది. మరో 5 కార్పొరేషన్లు, 7 మున్సిపాలిటీల్లో సమీప గ్రామాలు విలీనమయ్యాయి. కొత్త మున్సిపాలిటీలు, విలీనమైన ప్రాంతాల్లో వార్డుల ఏర్పాటు కోసం జూన్ 4న నోటిఫికేషన్ విడుదల చేసి.. 19 రోజుల్లో ప్రక్రియ పూర్తి చేసేలా షెడ్యూల్ నిర్ణయించారు.

గురువారం నుంచి ఈనెల 11 వరకు ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఈనెల 12 నుంచి 16 వరకు అభ్యంతరాలను పరిశీలించి పరిష్కరిస్తారు. ఈనెల 17, 18 తేదీల్లో వార్డుల విభజనను ఆమోదించేందుకు కలెక్టర్లకు పంపనున్నారు. కలెక్టర్లు ఆమోదించిన జాబితాను ఈనెల 18న పురపాలకశాఖ కమిషనర్‌కు, 19న




ప్రభుత్వానికి నివేదిక పంపిస్తారు. కొత్త వార్డులపై ఈనెల 21న తుది నోటిఫికేషన్ ఇవ్వనున్నారు.


## 18 ఏళ్ల నిరీక్షణకు తెర..

### ఐపీఎల్ 2025 విజేతగా ఆర్సీబి..!

ఐపీఎల్ 2025 విజేతగా ఆర్సీబీ..

ఫైనల్ లో పంజాబ్ కింగ్స్ పై ఆర్సీబీ పరుగులతో విజయం.

మొదటిసారి ఛాంపియన్ గా నిలిచిన ఆర్సీబీ



7



## జీబీ లింక్‌తో తెలంగాణ జల హక్కులకు

# తీరని ముప్పు

- గోదావరి జలాల మళ్లింపునకు భారీ స్కెచ్
- నిబంధనలకు విరుద్ధంగా 81 వేల కోట్లతో ప్రాజెక్టు
- కేంద్ర ఆర్థిక శాఖకు ప్రత్యేకంగా ప్రజెంటేషన్
- ఆర్థికసాయం అందించాలని ఇప్పటికే వినతి
- సానుకూలంగా కేంద్ర ప్రభుత్వ పెద్దలు

**హైదరాబాద్ జూన్ 03(సిద్దిపేట పవర్):**

పోలవరంబనకచర్ల (జీబీ) లింక్ ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వం దూకుడు పెంచింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు ఆర్థిక సాయం అందించాలని కేంద్రానికి విన్నవించిన ఏపీ.. తాజాగా మరోసారి పూర్తి వివరాలను కేంద్రానికి నివేదించింది. పోలవరం నుంచి బనకచర్లకు రోజూ 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల వరద జలాలను తరలించేందుకు రూ.81 వేల కోట్లతో జీబీ లింక్ ప్రాజెక్టును చేపట్టేందుకు ఏపీ సిద్ధమైన

...మిగితా3లో

## రౌండ్ ది క్లాక్ ఎమర్జెన్సీ

# టీమ్ ఉండాలి

- వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్లపై పురోగతి ఏమిటీ?
- విపత్తుల నివారణకు కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షించాలి
- వర్షా కాల సన్నద్ధతపై సమీక్షలో సీఎం రేవంత్

**హైదరాబాద్ జూన్ 03(సిద్దిపేట పవర్):**

వర్షాకాలం ఇప్పటికే ప్రారంభమైనందున అన్ని శాఖల అధికారులు వాతావరణ శాఖ ఇచ్చే అలర్ట్ లతో అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా ఎమర్జెన్సీ టీమ్ లు రౌండ్ ది క్లాక్ అందుబాటులో ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాకాల సన్నద్ధతపై అధికారుల సీఎం రేవంత్ మంగళవారం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం వాటర్ హోల్డింగ్ స్ట్రక్చర్లపై పురోగతిపై జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఇప్పటికే గుర్తించిన 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ లో వర్షపు నీటిని ఆటోమేటిక్ పంపులతో బయటకు పంపించేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. వాతావరణ శాఖ సూచనలను అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. వర్షాలు, వరదలకు సంబంధించి ఎప్పటికపుడు నిరంతర పర్యవేక్షణ జరిగేలా సెంట్రల్ కమాండ్ కంట్రోల్

...మిగితా2లో



2



## వాన కష్టాలు తప్పవా?

### గట్టిగా వాన పడితే ఆగమాగమే

- మాన్సూన్ సహాయక చర్యల టెండర్లు రద్దు?
- ఇంకా సిద్ధం కానీ మాన్సూన్ టీమ్ లు
- ఇంకా పూర్తి కాని నాలా పూడికతీత పనులు
- వరుసగా ఐఎండీ రెయిన్ అలర్ట్స్
- మరో మూడు రోజుల వర్షసూచన
- భయం గుప్పిట్లో లోతట్టు ప్రాంతాలు



2

## దళితుల పేరిట

# లూటీ..

- అంబేద్కర్ పేరుతో అక్రమాలు
- ఆర్ఎస్పీ వల్ల బాబా సాహెబ్ నేమ్ డ్యామేజ్
- కార్యదర్శిగా ఉన్నప్పుడు గురుకులాల్లో అక్రమాలు
- యూనిఫామ్, దుపట్లను కూడా వదల్లేదు
- దళిత పిల్లల సంక్షేమ పథకాలు పక్కదారి
- మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి



2

## అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కొనసాగుతున్న ఇందిరమ్మ పాలన

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం
- ఆర్థిక కష్టాల మధ్య సంక్షేమ పథకాల అమలు
- పాత ప్రభుత్వ అప్పుల భారంతోనూ సంక్షేమంపై ఫోకస్ : పొంగులేటి



2

## నేతన్నకు భరోసా

- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
- బడ్జెట్‌లో రూ.48 కోట్ల కేటాయింపు
- ఏటా రెండు విడుతలుగా వేతన ప్రోత్సాహం
- 40వేల మంది చేనేత,అనుబంధ కార్మికులకు లబ్ధి
- చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్

TELANGANA
HANDLOOMS & TEXTILES
TELANGANA AUTHENTIC WEAVES

2

## బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో

# మేం ఒప్పుకోం

- బనకచర్ల ప్రాజెక్ట్‌పై సరైన సమయంలో స్పందిస్తాం
- ఇప్పటికే బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం. మంత్రి ఉత్తమ్



2

www.siddipetpower.com

WWW.SIDDIPETPOWER.COM

# బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో మేం ఒప్పుకోం

- బనకచర్ల ప్రాజెక్ట్‌పై సరైన సమయంలో స్పందిస్తాం
- ఇప్పటికే బనకచర్ల ప్రాజెక్ట్‌పై కేంద్రానికి ఫిర్యాదు చేశాం
- బనకచర్ల ప్రాజెక్ట్‌ను ఎట్టి పరిస్థితుల్లో మేం ఒప్పుకోం
- త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం. -మంత్రి ఉత్తమ్

**హైదరాబాద్ జూన్ 03(సిద్దిపేట పవర్):**

బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వ నిరసన కొనసాగుతోంది. తాజాగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడుతూ మరోసారి తమ స్పష్టమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "బనకచర్ల ప్రాజెక్టును అడ్డుకునేందుకు ఇప్పటివరకు కావాల్సిన అన్ని ప్రయత్నాలు చేశాం. ఇంకా చేయాల్సినవి ఉంటే... అవి కూడా చేస్తాం. ఈ విషయంలో తాము ఏమాత్రం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు" అని మంత్రి స్పష్టం చేశారు. ఇక రెండు రోజుల్లో ప్రాజెక్టుపై మరింత స్పష్టత వచ్చేలా అన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ఇప్పటికే బనకచర్లపై తమ అభ్యంతరాలను కేంద్ర మంత్రులు, ముఖ్యంగా సీఆర్ పాటిల్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. "ఈ ప్రాజెక్టును మేము ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. త్వరలో కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తాం" అంటూ ఆయన కీలక ప్రకటన చేశారు.



మరోవైపు, బనకచర్ల ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రం ముందుకు సీరియస్‌గా వెళుతోంది. పోలవరం నుంచి బనకచర్ల వరకు నీటిని తరలించే ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను ఈరోజు కేంద్ర ఆర్థిక శాఖకు అందించనుంది. మొత్తం రూ.81,000 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదిస్తోంది. ప్రాజెక్టు వల్ల రైతులకు, ప్రజలకు కలిగే లాభాలపై కేంద్రం ముందు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. గతంలో ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీలో సీఎం చంద్రబాబు ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించిన విషయం తెలిసిందే. ఇప్పుడు కేంద్ర ఆర్థిక శాఖ కోరిన పూర్తి వివరాలను ఏపీ నీటిపారుదల, ఆర్థిక శాఖలు సమర్పించనున్నాయి.

# దళితుల పేరిట లూటీ..

- అంబేద్కర్ పేరుతో అక్రమాలు
- ఆర్ఎస్పీ వల్ల బాబా సాహెబ్ నేమ్ డ్యామేజ్
- కార్యదర్శిగా ఉన్నప్పుడు గురుకులాల్లో అక్రమాలు
- యూనిఫామ్, దుపట్లను కూడా వదల్లేదు
- దళిత పిల్లల సంక్షేమ పథకాలు పక్కదారి
- మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి

**హైదరాబాద్ జూన్ 03(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ పేరును డ్యామేజ్ చేస్తున్నారని కాంగ్రెస్ మీడియా కమిటీ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి ఫైర్ అయ్యారు. అంబేద్కర్ పేరు చెప్పి గురుకులాల్లో అక్రమాలకు పాల్పడ్డారని మండిపడ్డారు. మంగళవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, మాజీ ఐపీఎస్ ఆఫీసర్ ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దళిత పిల్లల పేర్ల మీద అందాల్సిన సంక్షేమ పథకాలను పక్కదారి మళ్లించారన్నారు. అంబేద్కర్ పేరును వాడుతూ, ఆయన రాసిన రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారన్నారు. ఆయన కార్యదర్శిగా ఉన్నప్పుడు రెండు స్కూళ్లు, ఒక కాలేజీలో కోడింగ్ శిక్షణ పేరుతో ఏడాదికి రూ4.5 కోట్లు ఖర్చు చేశారన్నారు. కానీ, ఒక్క పాఠశాలలో మాత్రమే ఇచ్చినట్లు కాగ్ నివేదికలో ఉన్నదన్నారు. బిల్లులు మాత్రం మూడు సంస్థల్లో ఇచ్చినట్లు క్లెయిమ్ చేశారన్నారు. 240 మంది పిల్లలకు కోడింగ్ చేస్తే ఏడాదికి రూ.4.5 కోట్లు అవుతాయా? అని ప్రశ్నించారు. టెండర్ ప్రాసెస్ ఫాలో కాలేదన్నారు. ఆర్థిక శాఖ అనుమతి కూడా లేదన్నారు. ప్రభుత్వం వెంటనే విజిలెన్స్‌ను



రంగంలోకి దించి ఎంక్వైరీ చేయాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇక టాపర్ లైసెన్స్ పేరు మీద ఐఐటీ, జేఈఈ, నీట్ ఆన్‌లైన్ కోర్సుకు రూ.20కోట్లు ఖర్చు పెట్టారన్నారు. టెండర్ కానీ, ఆర్థిక శాఖ నుంచి అనుమతులు లేవన్నారు. సమ్మర్ క్యాంప్‌లపై కూడా నిధులు పక్కదారి పట్టించారన్నారు. తమ ప్రభుత్వం 52 లక్షల మందికి రాస్బెరీ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వంపై రూపాయి ఆర్థిక భారం లేకుండా కోడింగ్ శిక్షణ ఇస్తున్నామన్నారు.

TELANGANA
HANDLOOMS & TEXTILES
TELANGANA AUTHENTIC WEAVES

# నేతన్నకు భరోసా

- మార్గదర్శకాలు విడుదల చేసిన ప్రభుత్వం
- బడ్జెట్‌లో రూ.48 కోట్ల కేటాయింపు
- ఏటా రెండు విడుతలుగా వేతన ప్రోత్సాహం
- 40వేల మంది చేనేత,అనుబంధ కార్మికులకు లబ్ధి
- చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్

**హైదరాబాద్ జూన్ 03బ):**

రాష్ట్ర ప్రభుత్వం నేతలకు భరోసా పథకానికి మార్గదర్శకాలు విడుదల చేసింది. ప్రతి నేత, అనుబంధ కార్మికులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి ఏటా రెండు విడుతలుగా వేతన ప్రోత్సాహం అందజేయన్నది. ఈ పథకంలో రాష్ట్రంలో 40వేల మంది చేనేత కార్మికులకు లబ్ధిపొందనున్నారు. నేత, అనుబంధ కార్మికులందరికీ నేతన్నకు భరోసా పథకం వర్తిస్తున్నది. రాష్ట్రంలో దాదాపు 40 వేల మంది లబ్ధి పొందనున్నారు. 18 ఏళ్లు నిండి జియో ట్యాగ్ చేయబడిన మరమగ్గాలపై పనిచేసే కార్మికులు, ప్రీలూమ్, ప్రిపరేటరి పనులైన డైయింగ్, టైయింగ్, డిజైనింగ్, వార్పింగ్, వైండింగ్, సైజింగ్ మొదలైన అనుబంధ పనులు చేసే కార్మికులు, చేనేత వృత్తి ద్వారా వారి వార్షిక ఆదాయంలో కనీసం 50 శాతం పొందుతున్నవారు అర్హులుగా పేర్కొంటూ ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొంది. ఈ పథకం కింద జియో ట్యాగ్ చేయబడిన మగ్గాల ద్వారా వార్పులలో కనీసం 50 శాతం కంటే ఎక్కువ పూర్తి చేసిన నేత, అనుబంధ కార్మికులకు నేరుగా లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాలోకి వేతన ప్రోత్సాహకం కింద సంవత్సరానికి రెండు విడతలుగా (ఏప్రిల్ సెప్టెంబర్, అక్టోబర్ మార్చి) నేత కార్మికుడికి రూ.9వేలు, అనుబంధ కార్మికుడికి రూ.3వేల జమ చేయడం జరుగుతుంది. మొదటి విడతలో 50 శాతం వార్పులు పూర్తి చేయని వారు, రెండో విడతలో పూర్తి చేసినట్లైతే మొత్తం ప్రోత్సాహకం సంవత్సరాంతంలో చేనేత, అనుబంధ కార్మికులకు అందించబడుతుంది. నేతన్న భరోసా పథకానికి బడ్జెట్‌లో రూ.48కోట్లు కేటాయించారు. ఈ పథకం ద్వారా జియో ట్యాగ్ చేయబడిన మగ్గాలపై పనిచేస్తున్న కార్మికులకు, అనుబంధ కార్మికులకు వేతన ప్రోత్సాహకం కింద గరిష్టంగా సంవత్సరానికి నేత కార్మికులకు రూ.18వేలు, అనుబంధ కార్మికులకు రూ.6వేలు అందించడం జరుగుతుంది. చేనేత కార్మికులు తయారుచేసిన వస్త్రాలకు ప్రత్యేకంగా తయారుచేసిన యూనిక్ లోగోను జతచేయనున్నారు. తద్వారా చేనేత ఉత్పత్తుల నాణ్యతా ప్రమాణాలను, నేత కార్మికుడి వివరాలను వినియోగదారులు తెలుసుకోవచ్చు. తెలంగాణ చేనేత ఉత్పత్తులకు దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ పెరిగే అవకాశాలు ఏర్పడనుంది.

### 40వేల మందికి లబ్ధి

**-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

నేత కార్మికుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్రంలో నేత, అనుబంధ కార్మికులందరికీ నేతన్న భరోసా పథకం వర్తింపజేయనున్నాం. రాష్ట్రంలో దాదాపు 40 వేల మంది లబ్ధి పొందుతారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన తెలంగాణ చేనేత అభయహస్తంలో భాగంగా తెలంగాణ నేతన్నకు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఈ నెల 2న జారీ చేశారు. ఇందుకోసం బడ్జెట్ రూ.48కోట్లు ప్రభుత్వం కేటాయించింది. చేనేత వస్త్రాలకు ప్రత్యేక లేబుల్ ఇవ్వడం జరుగుతుంది. దీంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ పెరుగడంతోపాటు ఉపాధి మరింత పెరుగుతుంది.

# 5న క్యాబినేట్

- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్ రామకృష్ణారావు
- ప్రభుత్వ పథకాలపై చర్చించే ఛాన్స్
- ఉద్యోగుల సమస్యలు, కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై కూడా..



**హైదరాబాద్ జూన్ 03(సిద్దిపేట పవర్):**

ఈ నెల 5న క్యాబినేట్ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎస్ రామకృష్ణారావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మీటింగ్‌లో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇళ్లు, వానాకాలం పంటలు, భూ భారతి, రైతు భరోసా వంటి అంశాలపై చర్చించే ఛాన్స్ ఉన్నది. ఇక రెవెన్యూ సదస్సుల్లో వస్తున్న సమస్యలపై పరిష్కారాలపై కూడా క్యాబినేట్‌లో చర్చించనున్నారని సమాచారం. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు, డీఏలు ప్రకటన, కాళేశ్వరం కమిషన్ రిపోర్టు, పవర్ రిపోర్టు, విజిలెన్స్ ఎంక్వైరీలు, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ, తదితర అంశాలపై డిస్కస్ చేయనున్నారు.

# వాన కష్టాలు తప్పవా?

- గట్టిగా వాన పడితే ఆగమాగమే
- మాన్సూన్ సహాయక చర్యల టెండర్లు రద్దు?
- ఇంకా సిద్ధం కానీ మాన్సూన్ టీమ్ లు
- ఇంకా పూర్తి కాని నాలా పూడికతీత పనులు
- వరుసగా ఐఎండీ రెయిన్ అలర్ట్స్
- మరో మూడు రోజుల వర్షసూచన
- భయం గుప్పిట్లో లోతట్టు ప్రాంతాలు

**హైదరాబాద్ జూన్ 03(సిద్దిపేట పవర్):**

ఇప్పటికే వర్షాకాలం మొదలైంది. పలుసార్లు వర్షం దంచి కొట్టింది. ముమ్ముందు మరింత భారీ వర్షాలున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేస్తున్నా, జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం బేఫికర్ గా ఉన్నారు. వర్షాకాలం సహాయక చర్యల కోసం సుమారు రూ.50 కోట్ల తో ఎమర్జెన్సీ మాన్సూన్ టీమ్ లు, వాహానాలను సమకూర్చేందుకు చేపట్టిన టెండర్ల ప్రక్రియ ఏకపక్షంగా, కొందరు కాంట్రాక్టర్లకు లాభం చేకూర్చేలా ఉందన్న ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో సర్కారు జోక్యం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. జీహెచ్ఎంసీ అధికారులు ఇష్టారాజ్యంగా, నిబంధనలకు విరుద్దంగా చేపట్టిన టెండర్ల ప్రక్రియను రద్దు చేయాలంటూ సర్కారు ఆదేశించినట్లు విశ్వసనీయ సమాచారం. దీంతో స్పందించిన కమిషనర్ ఆ టెండర్ల ప్రక్రియను రద్దు చేసి , మళ్లీ ప్రెష్‌గా టెండర్ల ప్రక్రియ చేపట్టాలని ఆదేశించినట్లు తెలిసింది. మరో వైపు రానున్న మూడు రోజుల పాటు హైదరాబాద్ మహానగరంలో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో ఇప్పటి వరకు జీహెచ్ఎంసీ పరిధిలోని ఆరు జోన్లలో 159, మరో 155 ఎమర్జెన్సీ టీమ్ లు, స్టాటిక్ లేబర్ టీమ్ లతో పాటు సహాయక చర్యల కోసం 164 వాహానాలను సమకూర్చుకోవాల్సి ఉండగా, టెండర్లు రద్దయి, వర్షకాలం సహాయక చర్యలు చేపట్టే ప్రక్రియ మళ్లీ మొదటికొచ్చినట్టయింది. దీంతో గట్టిగా వాన పడితే మళ్లీ కష్టాలు తప్పవా? అంటూ నగరవాసుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ప్రతి సంవత్సరం ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాల ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటున్నారు. అధికారుల అలత్వం, అవినీతి కారణంగా ప్రస్తుతం ఎమర్జెన్సీ టీమ్ లు, వాహానాల్లేకపోవటంతో ఇప్పటికపుడు వర్షం దంచి కొడితే కాంట్రాక్టర్లను బ్రతిమాలి సహాయక చర్యలు చేపట్టేందుకు అధికారులు, ఇంజనీర్లు సిద్దమైనట్లు సమాచారం.

**టెండర్ల రద్దుకు అసలు కారణాలు ఇవేనా?**

వర్షాకాలం సహాయక చర్యల పేరిట బల్దియా ఖజనానాకు కన్నం వేయాలన్న కొందరు అధికారులు, ఇంజనీర్ల కుట్ర విఫలమైంది. సహాయక చర్యల కోసం వినియోగించే వాహానాల్లో కేవలం ఇసుజు వాహానాలను మాత్రమే వినియోగించాలన్న నిబంధన పెట్టడం, ప్రతి సంవత్సరం వర్షాకాలంలో సహాయక చర్యల కోసం వినియోగించే వాహానానికి నెలకు రూ. 30 వేలు చొప్పున చెల్లిస్తుండగా, ఈ సారి ఇసుజు వాహానాలను వినియోగించాలని, ఒక్కో వాహానానికి నెలకు రూ.63వేల అద్దెను నిర్ణయించటంతో పాటు నాలుగు నెలల వర్షకాలానికి ఏకంగా ఏడాది పొడువున వాహానాల ఎంగేజ్ చేసేందుకు అధికారులు ఇష్టారాజ్యంగా నిబంధనలను మార్చుతూ దోపిడీకి చేసిన యత్నం బట్టబయలు కావటం, సర్కారు జోక్యం చేసుకోవటమే టెండర్ల రద్దుకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు. మరో సారి చేపట్టనున్న టెండర్ల ప్రక్రియనైనా పారదర్శకంగా జరుగుతుందా? అన్న అనుమానాలు సైతం లేకపోలేవు.

**పూడికతీత పనుల్లోనూ నిర్లక్ష్యం, అవినీతి**

వర్షాకాలానికి ముందే జీహెచ్ఎంసీ పరిధిలో ప్రవహించే 380 కి.మీ.ల పొడువున్న మేజర్ నాలాలు, మరో 600 కి.మీ.,ల పై చిలుకు పొడువున ప్రవహించే చిన్న, మధ్య తరహా నాలాల్లోని పూడిక తతీత పనులను సకాలంలో పూర్తి చేయటంలోనూ జీహెచ్ఎంసీ విఫలమైంది. కిర్లోస్కర్ కమిటీ సిఫార్సుల ప్రకారం వర్షాకాలానికి ముందే నాలా పూడికతీత పనులను పూర్తి చేయాల్సి ఉండగా, ఇప్పటికే వర్షాలు మొదలైనా అధికారులు కేవలం 70 శాతం మాత్రనే నాలా పూడికతీత పనులను చేనట్టినట్లు సమాచారం. ఈ పనుల్లో అడుగడుగునా అధికారుల అలసత్వంతో వ్యవహారిస్తూ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలున్నాయి. కోట్లాది రూపాయలు వెచ్చించినా, సకాలంలో నాలాల్లోని పూడికతీత పనులు పూర్తి కాకపోవటంతో ఈ సారి మళ్లీ వరద ముప్పు తప్పేట్టు లేదన్న భాయందోళనలు వ్యక్తమవుతున్నాయి. రూ. 55 కోట్లతో చేపట్టిన 327 నాలా పూడికతీత పనులు మే మాసం చివరి నాటికి పూర్తి కావాల్సి ఉన్నా, ఇప్పటి వరకు పూర్తి చేయకపోవటంతో ఈ పనులపై కమిషనర్, ఇంజనీర్ల చిత్తశుద్ధి ఏ పాటిదో అంఛనా వేసుకోవచ్చు. 70 శాతం పూడికతీత పనులు పూర్తి చేశామని అధికారులు చెప్పుకుంటున్నా, బల్కాపూర్ వంటి మేజర్ నాలాల్లో ఇప్పటి వరకు సుమారు పది నుంచి 15 ఫీట్ల ఎత్తు వరకు పూడికతో దర్శనమిస్తుంది. ఇంకా వందలాది కిలోమీటర్ల పొడువున నాలాల్లో, వరద నీటి కాలువల్లో పూడిక పేరుకుపోయి ఉండటం కన్పిస్తుంది. ఇంజనీర్లు, కాంట్రాక్టర్లకు కుమ్మక్కై చేయని పనులకు కూడా బిల్లులు క్లెయిమ్ చేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. గంట వ్యవధిలోనే రెండు సెంటీ మీటర్ల వర్షం పడితే మాత్రమే తట్టుకోగలిగే సామర్థ్య మున్న వరద నీటి కాలువల వ్యవస్థలున్న నగరంలో వర్షం దంచి కొడితే ,తట్టుకోక పొంగి ప్రవహించనున్నాయి. నాలాల్లో పూడిక, వ్యర్థాలను తొలగించడంతో పాటు పూడిక, మట్టిని సమీపంలోని డంపింగ్ యార్డుకు తరలించే బాధ్యత కూడా కాంట్రాక్టర్లే చేపట్టాల్సి ఉంటుంది. కాని ఇప్పటి వరకు బల్దియా పరిధిలో మొత్తంగా మూడు లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక తీసినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే మొత్తం పూడిక 5 లక్షల 42వేల 239 క్యూబిక్ మీటర్లు ఉంటుందని అంచనా వేశారు. ఇప్పటి వరకు అన్ని నాలాల్లో కలిపి మొత్తంగా 70 శాతం పూడిక ను మాత్రమే తొలగించిన జీహెచ్ఎంసీ మరో 30 శాతం పూడిక తొలగించాల్సి ఉంది. మిగిలిపోయిన 30 శాతం పూడిక కూడా తొలగించినట్లు బిల్లులు క్లెయిమ్ చేసేందుకు కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.



# అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కొనసాగుతున్న ఇందిరమ్మ పాలన

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పనిచేస్తున్న ఇందిరమ్మ ప్రభుత్వం
- ఆర్థిక కష్టాల మధ్య సంక్షేమ పథకాల అమలు
- పాత ప్రభుత్వ అప్పుల భారంతోనూ సంక్షేమంపై ఫోకస్ : పొంగులేటి

**హైదరాబాద్ జూన్ 03(సిద్దిపేట పవర్):**

పశువైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ఇందిరమ్మ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో ఆర్థిక కష్టాలు ఉన్నా అభివృద్ధి పనులు ఆపకుండా, ప్రజలకు సంక్షేమ పథకాలు నిరాటంకంగా అందిస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు అసలు, వడ్డీ కలిపి ఇప్పటివరకు రూ.6,500 కోట్లు చెల్లిస్తున్నప్పటికీ సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నామని వివరించారు.

ముఖ్యంగా రైతుల విషయంలో ప్రభుత్వం పెద్దపీట వేసిందని చెప్పారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల్లో రూ.17,000 కోట్లు రుణమాఫీ చేసిన దానికంటే, ఇందిరమ్మ ప్రభుత్వం కేవలం 9 నెలల్లోనే రూ.21,000 కోట్లు మాఫీ చేసి 25 లక్షల 65 వేల మంది రైతన్నలకు లబ్ధి చేకూర్చిందని తెలిపారు. అంతేకాదు, రైతులు పండించిన సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ అందించిన ఘనత కూడా ఇందిరమ్మ ప్రభుత్వదేనన్నారు. రైతు భరోసా పథకాన్ని గత ప్రభుత్వంతో పోలిస్తే మరింత మెరుగైన విధంగా అమలు చేశామన్నారు. త్వరలోనే మళ్లీ రైతులకు రైతు భరోసా అందించనున్నట్లు ప్రకటించారు.

గత ప్రభుత్వం చేసిన మొత్తం రూ.8.19 లక్షల కోట్ల అప్పుల బాధ్యతను తమ ప్రభుత్వం మోస్తూనే, రాష్ట్ర ప్రజలకు అన్ని విధాల సంక్షేమం అందిస్తున్నామని పేర్కొన్నారు. అర్హత కలిగిన పేదవారికి విడతల వారిగా 'ఇందిరమ్మ ఇళ్లు' నిర్మించి అందిస్తామని హామీ ఇచ్చారు. చివరగా, ప్రజల మద్దతు లేకుండా రాజకీయంగా హడావుడి చేసే నేతలకు రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతామని, ప్రజలే వారిని తిరస్కరిస్తారని హెచ్చరించారు. ఈ సందర్భంగా ముజ్జుగూడెంలో ఏర్పాటైన పశువైద్యశాల నిర్మాణం, విధులపై మంత్రి సమీక్ష నిర్వహించారు.



రౌండ్ ది క్లాక్ ఎమర్జెన్సీ

# టీమ్ లుండాలి

మొదటిపేజీ తరువాయి

నుంచి ఓ ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకుని, పర్యవేక్షించాలన్నారు. వర్షాలు పడినప్పుడు హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా పోలీస్, ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలు అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని పర్యవేక్షిస్తూ, ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్ఎంసీ, హైడ్రా,ట్రాఫిక్, జలమండలి నాలుగు విభాగాల అధికారులు సమన్వయంతో పని చేసి వర్షాలతో ప్రజలకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న నాలాల పూడికతీత పనులు వీలైనంతగా త్వరగా పూర్తి చేయాలని సీఎం జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ ను ప్రత్యేకంగా ఆదేశించారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, అక్కడ ఎలాంటి విపత్తులు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సీఎం ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లో సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని వివిధ విభాగాల అధికారులకు సీఎం సూచించారు. ముఖ్యంగా నాలా డీసెల్టింగ్ పనులను వేగవంతం చేసి, ఎక్కడా కూడా ముంపు ఏర్పడకుండా చర్యలు చేపట్టాలన్నారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని చెరువులు, నాలాలు, రోడ్ల విస్తరణ, అభివృద్ధికి సంబంధించి ప్రత్యేక పాలసీని తయారు చేసే అంశాన్ని పరిశీలించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ అధికారులు శేషాద్రి, మాణిక్ రాజ్, జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, హెచ్ఎండీఏ అధికారులతో పాటు, ఇతర అధికారులు పాల్గొన్నారు



# జీబీ లింక్‌తో తెలంగాణ జల హక్కులకు తీరని ముప్పు

మొదటిపేజీ తరువాయి

విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టుకు ఆర్థికసాయం అందించాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖకు, జల్‌శక్తి శాఖకు విన్నవించారు.

గత నెల జరిగిన భేటీల్లోనూ ప్రధానికి, ఆర్థిక మంత్రికి వివరించడంతో వారు సానుకూలత వ్యక్తం చేశారు. అయితే ఈ ప్రాజెక్టుపై పూర్తిస్థాయి వివరాలను అందజేయాలని కేంద్ర ఆర్థిక శాఖ సూచించడంతో ఆ వివరాలను సమర్పించేందుకు ఏపీ సిద్ధమైంది. అందులో భాగంగా ఈ ప్రాజెక్టుపై సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి అజయ్ సేథ్‌కు ప్రజెంటేషన్ ఇచ్చింది. ఏపీ ఆర్థిక శాఖ కార్యదర్శి పీయూష్ కుమార్, నీటిపారుదల శాఖ సలహాదారు వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర వివరాలను కేంద్ర ఆర్థిక శాఖకు వివరించారు.

జీబీ లింక్ ప్రాజెక్టు వల్ల కలిగే ప్రయోజనాలు, నీటి పంపిణీ విధానం, భూసేకరణ, ప్రజలకు ఒనగూరే లాభ నష్టాలను వివరించారు. కానీ, ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు తీవ్ర ముప్పు ఏర్పడనున్నది. బచావత్ ట్రిబ్యునల్ అవార్డుకు విరుద్ధంగా, పునర్విభజన చట్టాన్ని ఉల్లంఘించి ఏపీ ప్రాజెక్టును చేపడుతున్నదని, తద్వారా తెలంగాణ జలహక్కులకు తీరని నష్టం వాటిల్లుతుందని రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తున్నది. అయినప్పటికీ తెలంగాణ అభ్యంతరాలను ఏమాత్రం పట్టించుకోకుండా దూకుడుగా ముందుకు సాగుతున్న ఏపీకి కేంద్రం మద్దతు ఇస్తున్నది.



# కాలువలు తీసి మా భూములను సాగుకు అనుగుణంగా చేయండి

- యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్.
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు.

**చిన్నకోడూర్ జూన్ 3. సిద్దిపేట పవర్**

వ రంగనాయక సాగర్ నుండి (సి వాటర్) భూమిలో నుండి ఊరుతున్న నీరు పెద్ద కోడూరు చెరువు నుండి చిన్నకోడూర్ బ్రాహ్మణుల చెరువు నుండి అమ్మకుంట్ల నుండి ఇబ్రహీం నగర్ చెరువు వరకు మత్తడి నీరు పోయే కాలువలు పూడ్చివేతకు గురై దాదాపు 500 ఎకరాలకు సాగు లేకుండా నిర్మాణశంగా ఉండి అందులో తుంగములచి నిరుపయోగంగా ఉండడంతో గ్రామస్తులు చాలా కాలం నుండి ఏం చేయలేకపోయారు. గత కాలంలో రంగనాయక సాగర్ లేనందున ఈ భూమంతా సాగుకు యోగ్యంగా ఉండేది. ఇప్పుడు రంగనాయక సాగర్ వాటర్ రావడం చేత నీరు కింది నుండి ఊరుతూ భూమిని నిరుపయోగంగా చేసింది. కావున గ్రామస్తులు అందరూ కలిసి అట్టి పూడ్చివేతకు గురైన కాలువలను తిరిగి పునరుద్ధరణ చేయించాలని దీనికి సరైన నక్ష బాటలో గాని రైతుల నుంచి తగు భూమిని ఎంతవరకు అవసరం ఉన్నంత వరకు సేకరించి కాలువ చర్యలను చేయాలని ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈ ఈ గోపాలకృష్ణ గారిని కలవడంతో వెంటనే స్పందించి డి ఈ ఈ రాజమల్లు, ఎ ఇ ఇ శిరీష , రాజేష్ వచ్చి కాలువను పరిశీలించారు. ఇట్టి విషయాన్ని పై అధికరణ వరకు తీసుకెళ్తానని హామీ ఇస్తూ వర్షాకాలం వచ్చే ముందే కంప్లీట్ చేస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ గౌడ్. జాతీయ బీసీ సంక్షేమ సంఘం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రైతులు ముకుందం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఇలాంటి నీచమైన దిగజారుడు రాజకీయాలు ఎన్నడూ చూడలేదు

**జనగామ ఎమ్మెల్యే పల్లా**

**చేర్యాల, జూన్ 3(సిద్దిపేట పవర్)**

హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా నగరంలో ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల తో రాత్రికి రాత్రే తొలగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని పల్లా ఒక ప్రకటన విడుదల చేసారు. సీఎం ఫోటోలు, పీసీసీ చీఫ్ ఫోటోలు, కాంగ్రెస్ నాయకుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు నెలల తరబడి ఉంటే, హరీష్ రావు ఫోటోలు ఒక్క రోజులో తొలగించడం రాజకీయ కక్ష సాధింపు చర్య. ప్రభుత్వ అలసత్వాన్ని, రేవంత్ రెడ్డి నిర్లక్ష్యాన్ని అనునిత్యం నిలదీసే నాయకుడు హరీష్ రావు. దాన్ని దృష్టిలో పెట్టుకొని పుట్టినరోజున ఇలాంటి కుళ్ళు రాజకీయాలు చేయడం దుర్మార్గం. ఫ్లెక్సీలు చించేసినంత మాత్రాన హరీష్ రావు ప్రజల్లో ఉన్న ఆదరణ, అభిమానం ఇసుమంత కూడా తగ్గదు. కెసిఆర్ తీర్చిదిద్దిన నాయకుడు, సముద్రమంతా ప్రజల మన్ననలు పొందిన సేవకుడు హరీష్ రావు. పరిధి దాటి నిబంధనలు ఉల్లంఘిస్తూ అధికార పక్షం అడవులకు మడుగులోతుతున్న అధికారుల్లారా తస్మాత్ జాగ్రత్త. మూడేళ్లలో వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే, ముఖ్యమంత్రిగా ఉండేది కేసీఆర్. ఇలాంటి దుశ్చర్యలకు సమాధానం చెప్పాల్సి ఉంటుంది.





# గురుకుల కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలి

**దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల శంకర్**

**చిన్నకోడూర్,జూన్ 3(సిద్దిపేటపవర్):** దళిత విద్యార్థులను అవమానపరిచి తన అగ్రకుల స్వభావాన్ని చాటిన గురుకుల కార్యదర్శి అలుగు వర్షిణిని తక్షణమే సస్పెండ్ చేయాలని. దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి మెట్ల.శంకర్ డిమాండ్ చేశారు. అయన మాట్లాడుతూ విద్యార్థులను కులం పేరుతో అవమానపర్చడమే కాకుండా బానిసల కంటే హీనంగా అవమానపర్చడం తగదన్నారు. తన వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు లేరనే సాకుతో 12 గురుకుల కళాశాలలను మూసి వేయడాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. లేని పక్షాన జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



# పేదింటి నవ వధువుకు వంట సామాగ్రి, పట్టు వస్త్రాలు అందజేసిన మాజీ ఎంపీటీసీ కవిత

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** పేదింటి నవ వధువు కు వంట సామాగ్రి పట్టు వస్త్రాలు అందజేసిన మాజీ ఎంపీటీసీ కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగదేవపూర్ మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయతీ సపాయి కార్మికుడు గడ్డం యాదయ్య కూతురు పేద కుటుంబాన్ని చేరదీసి నవ వధువుకు వంట సామాగ్రి, పట్టు వస్త్రాలు అందజేశారు. నిరుపేదలకు సహాయం చేయడం గొప్ప మనస్సు ఉండాలని పేద కుటుంబాలు రెక్కడితే కానీ డొక్కాడని పేదలకు సహాయం చేయడంలో ఆనందం సంతోషం మరెక్కడా ఉంటుందని తెలిపారు.



# విడదీయలేని అనుబంధం

**చిన్నకోడూర్, జూన్ 3 ( సిద్దిపేట పవర్):** ప్రియమైన యజమానికి.... నేను గుర్తున్నానా? మనది మరిచిపోయే బంధం కాదు. పదహారేళ్ల అనుబంధమది. ఒక తీయని అనుభూతిగా నా మదిలో చిరస్థాయిగా నిలుస్తుంది. నాలాంటి వాళ్ళు మీకు తారసపడినా నాతో పరిచయం మీకో ప్రత్యేకతని తెచ్చి పెట్టింది. నాతో అనుబంధం మొదలయ్యాక మీ జీవన ప్రస్థానం ఆరంభమైంది. తక్కువ జీతమే అయినా రోజూ 26కి.మీ వెళ్లొచ్చేవారు. నా సాహచర్యం మధురానుభూతిని కలిగిస్తోందని మీ స్నేహితులతో చెప్తుంటే విని మురిసిపోయాను. మీరు పనిచేసే బడి దగ్గర రోజూ నా కాలి అందెల సవ్వడి విని పరుగెత్తుకొచ్చే పసిపాపల నవ్వు ముందు నా అలసటంతా మటుమాయమయ్యేది. వాళ్ళు నా శరీరాన్ని ఆత్మీయంగా తడుముతుంటే నా మనసు ఒకింత పులకరించేది. నన్నూ మీయంతగానే గౌరవించేవాళ్లు. ఇంతకన్నా ఈ జన్మకేం కావాలి. అని అనిపించేది..ఉదయాన్నే పొలానికి వెళ్లినా, సాయంత్రం సరదాగా ఊరి బయటికెళ్లినా, బాధతో అలిగినా, పట్టలేని ఆనందాన్ని అందరితో పంచుకోవాలన్నా మీకు ముందుగా గుర్తుకొచ్చేది నేనే. అది నా పూర్వజన్మ సుకృతం. మీ కష్టసుఖాల్లో నన్ను భాగస్వామురాలిని చేసి మరింత బాధ్యతని పెంచారు. నా కర్తవ్యం, మిమ్మల్ని సమయానికి బడికి తీసుకెళ్లి, క్షేమంగా ఇంటికి తీసుకురావడం. నిజాయతీగానే శ్రమించాను. అయినా నావల్ల కొన్నిసార్లు ఇబ్బంది పడ్డారు. దానికి లోలోపల నేను పడే వేదనను గమనించి, పల్లెత్తు మాటకూడా అనలేదు. మీ మంచితనానికి సేవ చేసే అవకాశమిచ్చిన.భగవంతుణ్ని రోజు దణ్నం పెడతాను. అమ్మగారు, మీరూ సెలవు రోజుల్లో సినిమాలకు, షికార్లకు వెళ్లినప్పుడు మీజంటను చూసి నాకు ముచ్చటేసేది. మీతో పాటు నన్నూ తీసుకెళ్లేవారు. మీలో ఒకడిగా చూసుకున్నారు. జీవితంలో మీరు పడిన బాధలు, పై చదువులకు చేసే మీ ప్రయత్నాలకు నేనే ప్రత్యక్షసాక్షిని,ఎన్నోసార్లు మీ కన్నీళ్లను నేలపై పడనీయకుండా కాపుగాశాను. ధైర్యం చెప్పాను. మీ ఆనంద బాష్పాలకు కారణాలైన విజయాలకు ఎగిరి గంతులేశాను. నాకోసం ఒక పాఠశాలనే కాదనుకొని వదిలేశారు. అది నేనెప్పటికీ మరువలేను. కొన్నాళ్లకు ప్రభుత్వ ఉపాధ్యాయుడయ్యారు. అయినా నన్ను మరిచిపోలేదు. నిరాడంబరమైన జీవనాన్ని ఆస్వాదించే మీరు కాలక్రమేణా అవసరార్థం మారక తప్పలేదు. నా స్థానంలో ఉన్న వేరెవరైనా అసూయ చెందేవారేమో, కానీ నేను మాత్రం గర్వపడ్డాను. మీ స్థాయి పెరిగిందని సంబరపడ్డాను. నాకోసం మీరు కేటాయించే సమయం తక్కువైంది. నా అవసరం మీకు లేదని నాకనిపించింది. నన్ను వదిలించుకోమని కొందరు మీకు చెప్పినా మీ మనసు అంగీకరించలేదు. రోజు పాఠశాలకు బయలుదేరే సమయంలో నన్ను చూడటం, తిరిగి ఇంటికి రాగానే నాతో కబుర్లు చెప్పడం హాయిగా అనిపించినా, మీకు సేవ చేయలేకపోతున్నాననే బాధ రోజురోజుకి ఎక్కువైంది. మీ బళ్లోని..చిన్నారులను చూడాలని ఎంత ఆశపడ్డానో పైకి చెప్పలేక పోయాను. ఇంటి దగ్గర చిన్నచిన్న పనులు చేస్తున్నా ఏదో వెలితి. ఏమీ కానేమోననే భయం మొదలైంది. వసంత జీవనం కరిగిపోయి, యవ్వనంలోనే వృద్ధాప్యం వచ్చినట్లు.. నాకు తెలియకుండానే శిథిలావస్థలోనికి జారుకున్నాను. మీరు నన్ను మరిచిపోలేరని నాకు తెలుసు. నేను సేవ చేయలేక ఖాళీగా ఉండలేక పదేపదే ఆలోచించి చిక్కిశల్యమయ్యాను. అవయవాలన్నీ అచేతనస్థాయికి దిగజారి మూలన పడ్డాను. అవయవ దానంవల్ల పుణ్యమొస్తుందని కాబోలు... నా అవయవాలు కొన్నింటిని మీ బంధువులకు ఇచ్చారు. పూర్తిగా పాడైనభాగాలనుస్వాగతించడానికి, నాలాంటి అభాగ్యులని సమకూర్చుకుని తీసుకెళ్లే మనిషి ఓరోజు వచ్చాడు. మనిద్దరి బంధాన్ని రెండు పచ్చనోట్లకు వెలకట్టి వెళ్లాడు. అయినా మన బంధం ఎవరు విడదీయలేనది.

**..- సదా మిమ్మున్ని గౌరవించే**
**మీ అట్లాస్ సైకిల్**
**-బైతి దుర్గయ్య**
**రామునిపట్ల, చిన్నకోడూర్..**

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**కొమురవెల్లి, జూన్ 3 (సిద్దిపేట పవర్)**

కొమురవెల్లి మండలంలో లెనిన్ నగర్ గ్రామానికి చెందిన దాసరి చిన్న నరసయ్య నిన్న సాయంత్రం 6 గంటలకు కన్నుమూశారు ఈ విషయం తెలుసుకున్న BRR ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి లెనిన్ నగర్ కి వెళ్ళి వారి కుటుంబానికి బరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి 5000/ రూపాయలు ఆర్థిక సహాయం అందించారు..ఈ సందర్భంగా బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్న నరసయ్య చనిపోవడం వారి కుటుంబానికి తీరని లోటు అని, వారికి వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి నీ తెలియజేస్తున్నాను అని అన్నారు..కార్యక్రమంలో గ్రామ ప్రజలు, BRR ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు



# అపారభగిరదుడు స్వరాష్ట్ర సాధకుడు మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**

**చిన్నకోడూర్,జూన్ 3 (సిద్దిపేట పవర్):** తెలంగాణ స్వరాష్ట్రకులు తెలంగాణ కరువు నివారణ కర్త నీటి ప్రాజెక్టుల ప్రధాత మాజీ మంత్రి,ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 53 వ.పుట్టినరోజు మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘం చౌరస్తాలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావుకు అభిమానులు తెలిపారు. చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సిద్దిపేట ప్రాంతానికి ఎమ్మెల్యేగా ఉండడము ఇక్కడి ప్రజల అదృష్టమని తెలంగాణలో అగ్రగామిగా నిలిపి యావత్ భారతదేశం సిద్దిపేట ను చూసే విధంగా తీర్చిదిద్దారని సిద్దిపేట ప్రాంతం విద్యలో అభివృద్ధిలో అగ్రగామిగా ఉందని నిరంతరం ప్రజల కోసం ఉంటారు. వెయ్యి వసంతాలు ఆయురారోగ్యాలతో ఉండాలని చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పానుగంటి. రమేష్, ఇట్టబోయిన .బాలపోశయ్య ,ఇట్టబోయిన. చిన్న పోశయ్య, సుంచు .రమేష్ ,బోష్య ప్రభాకర్, ఇట్టబోపోయిన శేఖర్ ,కోరబోయిన. శరత్ బాబు, జంగిటి. ఆనందం, రెడ్డబోయిననగేష్ ,రెడ్డబోయిన .స్వామి ,పూసల మహేష్,ఎయ్య. రాజయ్య, జంగిటి. శ్రీశైలం, కోరబోయిన. రవి ,రాగిరి సాయికుమార్ ,జంగిటి .శివ, ముదిరాజ్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అభ్యుదయ రైతులకు మూల విత్తనం కిట్ల పంపిణీ

**మండల వ్యవసాయ అధికారి యూ. వసంత రావు**

**సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ ఈ వాన కాలానికి మండలంలో ఎంపిక చేసిన అభ్యుదయ రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం రూపొందించిన నాణ్యమైన మూల విత్తనాల కిట్లను జగదేవపూర్ రైతు వేదిక నందు పంపిణీ చేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 18 రెవిన్యూ గ్రామాలకు 36 మంది రైతులకు వరి డబ్ల్యూ జి యల్ 44 (సిద్ధి) రకం 10 కేజీ ల కిట్లు, 18 మంది రైతులకు పెసర యం జి జి 385 రకం 3 కేజీ ల కిట్లను అందజేసినట్లు తెలిపారు. ఈ మూల విత్తనాలను ఒక్కో రెవెన్యూ గ్రామంలో ఎంపిక చేసిన ముగ్గురు రైతులకు ఆచార్య జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో పంపిణీ చేశామన్నారు. ఈ కిట్లను తీసుకున్న రైతులు 1/2 ఎకరంలో వరి మరియు పెసర మూల విత్తనాలను పండించి వచ్చే సీజన్ కు విత్తనం లాగా ఇతర రైతులకు అమ్మినట్లయితే ఎక్కువమంది రైతులకు ఈ నాణ్యమైన విత్తనాలను అందించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ఖలీల్ సమత భాను ప్రకాష్ కృష్ణమూర్తి, కిరణ్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.





# తాజా మాజీ సర్పంచ్ జేరిపోతుల శ్రీనివాస్ రక్తదానం

**చిన్నకోడూర్, జూన్ 3 ( సిద్దిపేట పవర్):** మండల పరిధి రామునిపట్ల గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ జెరిపోతుల శ్రీనివాస్. మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పుట్టినరోజు సందర్భంగా సిద్దిపేట జిల్లా ఆస్పత్రిలో రక్తదానం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయురారోగ్యాలతోని ఎల్లవేళలా సుఖసంతోషాలతోనే బాగుండాలని దేవుని కోరుకుంటున్నామని కొనియాడారు.



## అర్జున్ పట్ల వ్యక్తి.. హైదరాబాద్ లో గెలిచి

**చేర్యాల, జూన్ 3 (సిద్దిపేట పవర్)** చేర్యాల మండలం అర్జున్ పట్ల గ్రామానికి చెందిన సింగపాక లింగం మౌలాలి లోని నవోదయ నగర సంక్షేమ సంఘం ఎన్నికల లో గెలిచి నిలిచాడు.. లింగం తన సమీప అభ్యర్థి అయిన కత్తుల రాజ్ కుమార్ మీద సుమారు 105 ఓట్లతో విజయం సాధించారు..ఈ లింగం గతంలో చేర్యాల ఎమ్మెల్యే గాను పోటీ చేశారు..2018 ఎన్నికల్లో బూర నర్సయ్య గౌడ్ తో ఎంపీ గా నిలబడి దాదాపుగా 20 వేల ఓట్లను చీల్చి బూర నర్సయ్య గౌడ్ ఓటమిలో కీలక పాత్ర పోషించాడు....సింగపాక లింగం అధ్యక్షులు గా గెలువగా మండళ్ల రాము,వేల్పుల రాములు, గోడే పోషయ్య, వేల్పుల అనూక్ లు కార్యదర్శి సభ్యులు గా గెలిచారు..ఈ సందర్భంగా సింగపాక లింగం అర్జున్ పట్ల గ్రామస్థులు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు..



## ప్రభుత్వ బడులను కాపాడుకుందాం

- ప్రభుత్వ బడిలోనే నాణ్యమైన విద్య లభిస్తుంది
- ప్రభుత్వ బడుల బలోపేతానికి టి పి టి యఫ్ సంఘం కృషి

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం** :జగదేవపూర్ మండలం అనంతసాగర్ లో తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బడిబాట ప్రచార, కళాజాత కార్యక్రమంలో భాగంగా సాగిన బహిరంగ సభలో టీ పి టీ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే అనుభవం ఉపాధ్యాయుల బోధన ద్వారా నాణ్యమైన గుణాత్మక విద్య లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, డిజిటల్ బోధన, కంప్యూటర్ శిక్షణ, పౌష్టికాహారం మధ్యాహ్న భోజనం, అల్పాహారంగా రాగిజావా ఉచిత ఏకరూప దుస్తులు, త్రాగునీరు టాయిలెట్ లాంటి సకల సౌకర్యాలతో, విద్యార్థులను | పోటీపరీక్షలకు సంసిద్ధులను చేస్తామని తల్లిదండ్రులకు హామీలను ఇస్తూ విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి టీపీటీఎఫ సంఘం కృషి చేస్తుందని తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అందుబాటులో ఉన్న ప్రభుత్వ బడులను కాపాడుకొని, అభివృద్ధి చేసుకోవల్సన అవసరం ఉంది తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వ బడి మీ అందరిదని మీ కష్టార్జితమే మా జీతాలు అని అందుకే పాఠశాలలో మీ పిల్లల్ని చేర్పించాలని అన్నారు. రాష్ట్ర కార్యదర్శి డి.రాజయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి యస్. నరేందర్ ,గజ్వేల్ జోన్ కన్వీనర్ జె.శ్రీనివాస్, పాపి రెడ్డి సీనియర్ నాయకులు రాంచంద్రం, రాజులు, సత్తయ్య, నేతి శంకర్,నర్సింలు గౌడ్,రాములు, శ్రీనివాస్, విద్యాసాగర్ పాల్గొన్నారు.






## బేగంపేట గ్రామంలో నాభిషిలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం.

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం:** రాయపోలు మండలం బేగంపేట గ్రామంలో నాభి శిలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా అర్చకులు, నిర్వాహకులు మాట్లాడుతూ మూడురోజులగా కొనసాగుతున్న ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున మహాయజ్ఞం నిర్వహించమన్నారు. సోమవారం రోజున యంత్ర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించామని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ మహోత్తర కార్యక్రమంలో పాల్గొని స్వామి అనుగ్రహం పొందారని, అలాగే భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించారని తెలిపారు. నాభిషిలా విగ్రహా ప్రతిష్టా మహోత్సవానికి సహకరించిన దాతలకు, గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, స్వామివారిని కోరడం జరుగుతుందని అన్నారు, ఈ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, గ్రామ పురోహితులు రఘురాం శర్మ, ఆర్గనైజర్ టీం సభ్యులు, మహిళలు, చిన్నారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.




## భూభారతి ని సద్వినియోగం చేసుకోండి

**దుబ్బాక తహసిల్దార్ సంజీవ్ కుమార్**



**సిద్దిపేట పవర్** రాష్ట్రంలోని భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా జూన్ 3 నుంచి జూన్ 20 వ తేదీ వరకు దుబ్బాక మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ సంజీవ్ కుమార్ అన్నారు. గ్రామాలలో రెవెన్యూ సదస్సులలో భూభారతి దరఖాస్తు ఫారాలను గ్రామ సభలో అందుబాటులో ఉంటాయని, రైతులు తమ యొక్క భూ సమస్యలకు సంబంధించిన ధ్రువపత్రాలను తీసుకొని గ్రామ సభకు హాజరై అందుబాటులో ఉన్న భూభారతి దరఖాస్తులో పూర్తి వివరాలు నింపి సంతకం చేసి ఇవ్వగలరన్నారు. భూభారతి చట్టం ద్వారా పాస్ పుస్తకంలో పేరు, ఇంటి పేరు, సర్వే నెంబరు, విస్తీర్ణం తప్పుగా నమోదు అయినట్లయితే వాటిని సవరణ చేసుకోవచ్చన్నారు. పెండింగ్ విరాసత్తులు, పెండింగ్ మ్యూటేషన్స్ ఏమైనా ఉంటే దరఖాస్తు చేసుకుంటే వాటిని విచారణ చేసి అర్హులా? కాదా? అని పరిశీలించి సమస్యకు పరిష్కారం చేయబడతాయన్నారు. రెవెన్యూ సదస్సు జరిగే గ్రామాలలో ముందు రోజు సమాచారం ఇవ్వడం జరుగుతుందన్నారు. అర్జిదారు దరఖాస్తుతో పాటు మీ భూ సమస్యకు సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా జత చేయాలన్నారు.రైతుల యొక్క సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా విచారణ చేసి ధ్రువ పత్రాలను, రికార్డులను పరిశీలించి సమస్య పరిష్కరిస్తామ్మనారు.







## జన హృదయ నేత మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు

**బీఆర్ఎస్ నాయకులు**

**సిద్దిపేట పవర్ గజ్వెల్ నియోజకవర్గం:** జగదేవపూర్ మండల కేంద్రంలోని స్థానిక ఎల్లమ్మ టెంపుల్ లో మాజీ మంత్రి హరీష్‌రావు జన్మదినం సందర్భంగా బీ ఆర్ యస్ నాయకులు ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బీ ఆర్ యస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన లో తన దైన మరో ఉద్యమ కిరణం హహర్నిశలు రాష్ట్ర సాధనలో పోరాడి ఎన్నెన్నో కష్టాలకు ఓర్చి మాజీ సీఎం కెసిఆర్ కు తనో కుడి బుజమై ఉద్యమ నడిపిన వ్యక్తి మాజీ మంత్రి హరీష్ రావు అని కొనియాడారు. కాళేశ్వరం లో తనో ఓ మెయిల్ రాయి అయ్యాడు నా తెలంగాణ శుభక్షంగా ఉండాలని సస్యశ్యామలంగా ఉండాలని కోరిన వ్యక్తి హరీష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో గుండా రంగారెడ్డి రాచమల్ల ఉపేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి జంబుల ఆలేటి సంతోష్ రెడ్డి కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి కిరణ్ గౌడ్ సయ్యద్ ఇక్బాల్ దాచారం కనకయ్య బుద్ధ నాగరాజు కావ్య దర్గాయ్య సర్పంచులు మాజీ ఐలయ్య పిట్టల రాజు బాలకిషన్ మచ్చ గణేష్ జురు ఐలయ్య జూపల్లి మధు ఈరమైన దేవేందర్ మచ్చ నరసయ్య గడ్డం కనకయ్య జూపల్లి బంగారి దర్శనం మల్లేశం శ్యామల బాలరాజు శ్రీనివాస్ రెడ్డి బాల నరసయ్య అడ్డు బాల నరసయ్య టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## భూభారతి చట్టంతో భూ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి

**జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట అర్బన్ జూన్ 03**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం వల్ల ప్రజల భూ సమస్యలు త్వరగా పరిష్కారం పొందుతాయని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తుల స్వీకరణ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల భూ సమస్యలను పరిష్కరించడ మే ప్రభుత్వ లక్ష్యం. ఇందుకోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. నేటి నుండి జూన్ 20 వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు జరుగుతాయని వెల్లడించారు. సదస్సుల్లో పాల్గొన్న ప్రజల భూములకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ స్వయంగా అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ అధికారులు ప్రజల దరఖాస్తులను స్వీకరించి, వెంటనే రసీదులు ఇవ్వాలని ఆదేశించారు. సకాలంలో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్ హరికిరణ్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన నిర్మాణ పనుల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ మను చౌదరి



**సిద్దిపేట అర్బన్ జూన్ 03**

ప్రభుత్వ పాఠశాలల్లో మైనర్ రిపేర్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం కొరకు ప్రతిపాదనలు పంపించాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో విద్యాశాఖ, ఈడబ్ల్యూఐడిసి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి అమ్మ ఆదర్శ పాఠశాలల కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన నిర్మాణ పనుల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో గల మండలాల వారీగా, మున్సిపాలిటీల వారిగా అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన పనుల ప్రగతి మరియు పెండింగ్ బిల్లులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల పథకం ద్వారా చేపట్టిన నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యి బిల్లులను కూడా చెల్లించడం జరిగిందని, పెండింగ్ బిల్లుల వివరాలను త్వరగా ఎంబి రికార్డు చేసి అందించాలని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో ఇంకా కొత్తగా గుర్తించిన రిపేర్లు, అవసరమైన పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, విద్యాశాఖ సెక్టోరల్ అధికారి రామస్వామి, ఈడబ్ల్యూఐడిసి ఇఇ శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇఇ లు, ఎఇలు, ఈడబ్ల్యూఐడిసి ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ రాష్ట్రం ఖ్యాతి ఖండాంతరాలు దాటింది....

**రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**సిద్దిపేట పవర్ , సిద్దిపేట బ్యూరో:**

మిస్ వరల్డ్ పోటీలతో తెలంగాణ రాష్ట్రం ఖండాంతరాలు దాటిందని రాష్ట్ర బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు మిస్ వరల్డ్ పోటీలతో కొంతమంది చూసి ఓర్వలేక వారి మీద వస్తున్న విమర్శలు తప్పించుకోవడానికి ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు ఇక్కడ మిస్ వరల్డ్ జరుగుతున్న కార్యక్రమానికి ప్రభుత్వం నుండి సహకారం అందించామని అన్నారు ప్రజల భాగస్వామ్యం ఉండేలా కార్యక్రమాలు జరిగాయని అన్నారు రామప్ప , పోచంపల్లి,వెయ్యి స్థంబాల గుడి ,కాకతీయుల కోట,ఓల్డ్ సిటీ తెలంగాణ చరిత్రాత్మక అంశాలు సందర్శించడం ద్వారా తెలంగాణ గౌరవం పెరిగిందని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన మొదటి నెల నుండి పిల్లి శాపనార్థాలు పెడుతూ విమర్శలు చేస్తున్నారన్నారు. మిస్ వరల్డ్ పోటీలు తెలంగాణ ను ప్రపంచమే గుర్తించే విధంగా జరిగాయని అన్నారు .రాజకీయాలు వేరు వచ్చిన అతిథులు గౌరవించుకునే అంశం వేరని అన్నారు కొంతమంది ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు





## వానకాలం పంటలపై రైతులకు అవగాహన..

**సిద్దిపేట పవర్ చేర్యాల జూన్ 3**

కేంద్ర వ్యవసాయ , రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలోని చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డి పల్లె గ్రామంలో వానకాలం పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ రామానాయుడు ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం తునికి శాస్త్రవేత్త డాక్టర్ భార్గవి, డాక్టర్ పుష్పాంజలి పాల్గొని మాట్లాడారు.ఎరువుల వాడకం తగ్గించాలని, సేంద్రీయ పద్ధతిలోనే పంటలు పండించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సిద్దిపేట జిల్లా నోడల్ ఆఫీసర్ సంపత్,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి, బట్టు మోహన్ రెడ్డి, కోట వెంకటస్వామి, మేడబోయిన కుమార్, చింతల కొండయ్య, లింగంపల్లి బాబు, పోలోజు నరసింహ చారి, పోరెడ్డి వెంకటేశం, జినుకల బాలమని, రమ్య, రేణుక, పోచవ్వ, మల్లవ్వ, భూలక్ష్మి, లింగంపల్లి దేవదానం తదితరులు పాల్గొన్నారు.

## బందారం దర్గాలో పూజలు

**జనంతోడు కొండపాక జూన్ 3**



హరీష్ రావు జన్మదిన పురస్కరించుకొని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అహ్మద్ ఆధ్వర్యంలో కొండపాక మండలం బందారం దర్గా హజరత్ సయ్యద్ కరీముల్లా షా ఖాద్రి లో ప్రత్యేక ప్రార్థనలు చేసి ,కేక్ కట్ చేశారు . బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు అహ్మద్ మాట్లాడుతూ కేసీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ బంగారు తెలంగాణ నిర్మాణానికి పునాదులు వేసిన మహానాయకుడు హరీష్ రావు అని అన్నారు. కార్యక్రమంలో కాంతుల రమేష్ మున్సిపల్ కో ఆప్షన్ సయ్యద్ తౌముళ శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.